Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 136 | హైదరాబాద్ | బుధవారం 08 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇక హెల్త్ ఏటీఎంలు

### ఇప్పటికే హైదరాబాద్లో అమలు.. మరికొన్ని చోట్ల పెట్టనున్న సర్కార్

**రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఔట్‌పేషెంట్లు ఉండే ఆసుపత్రులలో హెల్త్ ఏటీఎంలు అని పిలిచే ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. పైలట్ ప్రాతిపదికన పరీక్షించిన ఈ ప్రాజెక్టు సానుకూల ఫలితాలను చూపించిందని, దీంతో దీనిని విస్తృతంగా అమలు చేసే ప్రణాళికలు వేగవంతమయ్యాయని అధికారులు తెలిపారు.**

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి) ఏప్రిల్ 7

రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలను బలోపేతం చేయడానికి.. 2025 ఆగస్టులో కింగ్ కోటి జిల్లా ఆసుపత్రి, మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రిలో హెల్త్ ఏటీఎంలను ప్రారంభించారు. ప్రతి యూనిట్ 65 నాన్-ఇన్వాసివ్, 20 ఇన్వాసివ్ (రక్త ఆధారిత) పరీక్షలతో సహా 130 పరీక్షలను ఇక్కడ జరుగుతాయి. వీటి ఫలితాలు క్లౌడ్ కనెక్టివిటీ ద్వారా డిజిటల్ ఆరోగ్య రికార్డులలో పొందుపరుస్తారు.ప్రీ-కన్సల్టేషన్ స్క్రీనింగ్‌ను సులభతరం చేయడం, రోగుల వెయిట్ చేయాల్సిన సమయాన్ని తగ్గించడం, రోగ నిర్ధారణ కచ్చితత్వాన్ని మెరుగుపరచడం ఈ యంత్రాల లక్ష్యమని అధికారులు వెల్లడించారు. పైలట్ దశలో కచ్చితత్వాన్ని ధృవీకరించడానికి.. ఆసుపత్రి సిబ్బంది ఏటీఎంలలో పరీక్షలు చేయించుకున్న రోగుల నుండి రక్త నమూనాలను సేకరించి ౦-డయాగ్నోస్టిక్స్‌కు పంపారు. అదే సమయంలో కొన్ని నమూనాలను ప్రైవేట్ డయాగ్నోస్టిక్ కేంద్రాలలో కూడా పరీక్షించారు. ఫలితాలు సరిపోలాయని, యంత్రాల పనితీరు విశ్వసనీయంగా ఉందని

- మిగతా 2వ పేజీలో



## కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి

### ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి

- పినరయి ఈ వాస్తవాన్ని గ్రహించాలి
- కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- విజయన్ హయాం ముగిసిందని, యూడీఎఫ్ పాలన రాబోతోందని వ్యాఖ్య
- విజయన్ రాసిన లేఖకు తిరుగు లేఖ రాసిన రేవంత్‌రెడ్డి
- ఆర్థిక సూచీల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలోఉందని వెల్లడి



**పినరయి విజయన్ హయాం ముగిసింది. ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైంది. మూడింట రెండొంతుల మెజార్టీతో కేరళలో యూడీఎఫ్ పాలన రాబోతోంది. విజయన్ గాడ్‌ఫాదర్ మోదీ ఢిల్లీలో ఉన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి ర క్షిస్తున్నారు.**

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేరళ, తెలంగాణల మధ్య కాదని, కేరళలోని యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్య జరుగుతున్నాయన్న వాస్తవాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ గ్రహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను విజయన్ ఎప్పుడైనా వచ్చి పరిశీలించవచ్చని పేర్కొన్నారు. 'పినరయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు మహిళా నేతలను కూడా నేను తెలంగాణకు ఆహ్వా?వనిస్తున్నా. రాష్ట్రంలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చు. అతిథులుగా మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఎప్పుడైనా వచ్చి మా రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు..'అంటూ సవాల్ విసిరారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు మంగళవారం..కోవలం, మాలవిక్కర, పతానపురం నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రేవంత్ రోడ్‌షోలు నిర్వహించారు. ఈ రోడ్‌షోల్లో అలాగే అక్కడి మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. విజయన్ హయాం ముగిసింది..: 'కేరళలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత కాంగ్రెస్ సీఎంలు కరుణాకరన్, ఉమెన్

- మిగతా 2వ పేజీలో

## 6 గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

### పరిగిలో భూములు లాక్కునే యత్నం

- సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజాతీర్పు)

పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం

- మిగతా 2వ పేజీలో



## ఇరాన్‌కు కాళరాత్రి X ప్రాణాలిస్తాం!

### ఈ రాత్రి అక్కడి నాగరికత అంతం

- 47 ఏళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడతాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు
- అణు బాంబు ప్రయోగిస్తారా? అనే అంశంపై వైట్‌హౌస్‌లో చర్చ.. గుప్పుమంటున్న వార్తలు
- 48గంటలు బయటకు రావద్దు: భారతీయులకు అడ్వైజరీ

వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 7: అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. ఇరాన్‌కు విధించిన 48 గం టల గడువుకు ముందే, ఆ దేశ ఆదాయానికి ఆయువుపట్టున ఖర్గ్ దీవిపై దాడులకు దిగారు. అలాగే, ఇరాన్‌పై అమెరికా అణు బాంబు ప్రయోగిస్తుందా? అనే అంశంపైనా వైట్‌హౌస్ నుంచి వార్తలు

- మిగతా 2వ పేజీలో




## కాంగ్రెస్ సర్కార్‌ది పిరికిపంద చర్య

### బీఆర్ఎస్ నేతల అరెస్టుపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 7 : బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సర్కారుది పిరికిపంద చర్య అని మండిపడ్డారు. భూసేకరణ ఆపాలని, నేతలను విడుదల చేయాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవ డానికి పోరాడుతున్న రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడాన్ని ఖండించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ సహా పలువురు నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదని, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ఇలాంటి ఎన్నో ఆంక్షలను తాము ఎదుర్కొన్నామని, ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతామని

- మిగతా 2వ పేజీలో



## తొలిసారిగా భూ అస్తమయం!

### అరుదైన సూర్యగ్రహణం

మూడు దృగ్విషయాలను కెమెరాలో బంధించిన ఆర్టిమిస్-2 వ్యోమగాములు



## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

- బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల
- నాగర్‌కర్నూలులో పిసిసి చీఫ్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 7: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన

- మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇక హెల్త్ ఏటీఎంలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించారు అధికారులు. ఔట్ పేషెంట్ విభాగాలలో రద్దీని తగ్గించడం, రోగ నిర్ధారణ సేవలను మెరుగుపరచడం, నిరీక్షణ సమయాన్ని తగ్గించడం, డిజిటల్ రికార్డుల ద్వారా సంరక్షణ కొనసాగింపును నిర్ధారించడం వంటి పారామితులపై కూడా ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను సమగ్రంగా రిపోర్ట్ తయారు చేసి ప్రభుత్వానికి పంపింది. ముఖ్యంగా ప్రీ-స్క్రీనింగ్ విషయంలో అభిప్రాయాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. అలాగే రద్దీ, జాప్యాలను తగ్గించడానికి ఎక్కువగా రద్దీగా ఉండే ఆసుపత్రులలో అనేక యూనిట్లు అవసరమవుతాయని అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌ది పిరికిపంద చర్య

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంచేశారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములను సేకరించడాన్ని తక్షణమే నిలిపివేయాలని, ఈ ప్రక్రియను బీఆర్ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం తాము ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని పునరుద్ఘాటించారు.

# 6 గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

(మొదటి పేజీ తరువాయి)

కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బెంగాల్‌లో 91 లక్షల ఓట్లు తొలగింపు

## ముస్లింల మెజార్టీ కలిగిన ముర్షిదాబాద్‌లో అత్యధికంగా ఓట్ల తొలగింపు

## ఓట్ల తొలగింపునకు గురైన బాధితులకు అండగా ఉంటామన్న మమతా బెనర్జీ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేతో దాదాపు 91 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు తాజాగా గణాంకాలను విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కాకముందు బెంగాల్‌లో 7.66 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఎస్ఐఆర్‌తో 90.83 లక్షల మంది పేర్లు తొలగింపునకు గురయ్యాయి. అంటే 11.85 శాతం ఓట్లు రద్దయినట్లు తెలుస్తోంది. 60.06 లక్షల ఓటర్ల పేర్లను న్యాయ పరిశీలనలో ఉంచారు. వీటిపై జ్యుడీషియల్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. 27.16 లక్షల పేర్లను తొలగించారు. అంటే 45.22 శాతం ఓట్లు రద్దయినట్లు స్పష్టమవుతోంది. న్యాయ పరిశీలనలో ఉన్న 32.68 లక్షల ఓటర్ల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చారు. ఆ ఓట్లు సక్రమమేనని తేల్చారు. ముస్లింల జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్‌లోనే అత్యధికంగా ఓట్లు రద్దయ్యాయి. ఇక్కడ 4.55 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించారు.బంగ్లాదేశ్ సరిహద్దులోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో 3.25 లక్షల ఓట్లను రద్దు చేశారు. మాల్దాలో 2.39 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. దక్షిణ 24 పరగణాల జిల్లాలో 2.23 లక్షలు, పూర్బ బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాడియా జిల్లాలో 2.98 లక్షల మందికి ఓటు వేసే అర్హత లేదని తేల్చేశారు. కోల్‌కతా సౌత్‌లో 28,000 ఓట్లు తొలగించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 23, 29న జరుగనున్నాయి. కొత్త ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చడం ఇప్పుడు సాధ్యం కాదని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసే వీలుంటుందని తేల్చిచెప్పింది.

### ఓటర్లపై కేంద్రం వివక్ష: మమత

ఓటర్ల జాబితా నుంచి భారీగా పేర్ల తొలగింపు పట్ల పశ్చి మ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితులకు అండగా ఉంటామని మంగళవారం నాదియా జిల్లాలో ఎన్నికల సభలో పేర్కొన్నారు. ఎస్ఐఆర్ అనంతరం సైతం మతువా, మైనార్టీల ఓట్లు తొలగించారని ఆరోపించారు. "కేంద్రం వివక్ష ప్రదర్శించింది. కొన్ని సామాజిక వర్గాలే లక్ష్యంగా కోట్లు తొలగించారు. మతువా, రాజ్‌బన్షీలు, మైనార్టీలపై విద్వేషం ఎందుకు?" అని ప్రశ్నించారు. మైనారిటీ జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి జిల్లాల్లో ఓటర్ల పేర్లను తలలో పేలను ఏరివేసినట్లుగా ఏరివేశారని మమత ధ్వజమెత్తారు. ఓటర్లను విభజించడమే బీజేపీ మతంగా మారిపోయిందన్నారు. ఇలా చేయడం హిందూయిజం కాదని స్పష్టంచేశారు. మమత ఆరోపణలను బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి తిప్పికొట్టారు. బంగ్లాదేశ్ ముస్లింలకు బెంగాల్‌లో స్థానం లేదని తేల్చిచెప్పారు.

# కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి

(మొదటి పేజీ తరువాయి)

చాందీలదే. పినరయి విజయన్ హయాం ముగిసింది. ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైంది. మూడింట రెండొంతుల మెజార్టీతో కేరళలో యూడీఎఫ్ పాలన రాబోతోంది. విజయన్ గాడ్‌ఫాదర్ నరేంద్ర మోదీ ఢిల్లీలో ఉన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి ర క్షిస్తున్నారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని, కేజ్రీవాల్‌తో సహా అనేక మంది నేతలను వేధిస్తున్న కేంద్రం.. విజయన్ జోలికి ఎందుకు వెళ్లడం లేదు? మోదీ, విజయన్‌ల మధ్య అవగాహనతోనే కేసులు, అరెస్టులు లేవు. వారిద్దరి బంధాన్ని కేరళ ప్రజలు అర్థం చేసుకున్నారు. పోలింగ్ బూత్‌కు వెళ్లి సరైన నిర్ణయం చెపుతారు..'అని సీఎం రేవంత్ అన్నారు. కేరళ సీఎం విజయన్, తెలంగాణ సీఎం రేవంత్‌ల మధ్య మాటల యుద్ధం లేఖల రూపంలో సాగుతూనే ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ కేరళ వెళ్లి చేసిన వ్యాఖ్యలకు 'ఎక్స్'వేదికగా విజయన్ కౌంటర్ ఇవ్వగా, విజయన్‌కు లేఖ రాస్తూ రేవంత్ అంతే ధీటుగా స్పందించారు. దీనికి మరోమారు విజయన్ లేఖ రూపంలో స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా రేవంత్ మరోసారి ప్రతి లేఖ రాశారు. 'కేరళ ప్రభుత్వ పనితీరుపై నేను గౌరవంగా, హుందాగా స్పందించాలని అనుకున్నా. కానీ మీ ప్రతిస్పందనలో అభ్యంతరకరమైన భాషను వాడారు. నేనెప్పుడూ ప్రత్యర్థుల తొందరపాటు వ్యాఖ్యలపై ఆవేశపూరితంగా స్పందించను. అయితే మీరు నీతి ఆయోగ్ ఇచ్చిన 2023--24 నివేదికను ఉదహరిస్తున్నారు. ఆ సమయంలో మేం అధికారంలో లేము. అది బీఆర్ఎస్, బీజేపీల పదేళ్ల దుష్పరిపాలనలో చివరి దశ. మేం అధికారంలోకి వచ్చిన 28 నెలల్లో ఏం జరిగిందనే దాన్ని ఆధారంగా చేసుకుని మమ్మల్ని అంచనా వేయండి. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ తదితర ఆర్థిక సూచీల్లో ఆర్‌బీఐ హ్యాండ్‌బుక్ 2024--25 గణాంకాల ప్రకారం కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలను తెలంగాణ అధిగమించింది. దేశంలోనే ముందు స్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ఇచ్చిన అవినీతి ర్యాంకులను కూడా నేను గౌరవిస్తాను. కానీ మీ ప్రభుత్వం స్వచ్ఛమైనది అయితే బంగారం స్మగ్లింగ్ కేసు ఎందుకు అపరిష్కృతంగా మిగిలిపోయింది. మీ కార్యాలయం లోని ఉన్నతాధికారులు, కీలక వ్యక్తులకు సంబంధా లున్నాయని ఆధారాలతో సహా బయటపడినా చర్యలేవి? శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5 కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలకు ఎందుకు జవాబు చెప్పడం లేదు? మా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్--2047 దార్శనికతతో ముందెకెళుతోంది. అలాగే కేరళలో రాబోయే కొద్ది రోజుల్లో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం 'నవ కేరళ'దార్శనికతను అమలు చేస్తుందని నేను బలంగా విశ్వసిస్తున్నాను. కేరళ ప్రజలు త్వరలోనే ఈ మేరకు నిర్ణయం తీసుకుంటారు. జరగాల్సింది కూడా అదే..'అని రేవంత్ ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా కేరళ ఎన్నికల ప్రచారం ముగించిన సీఎం హైదరాబాద్ చేరుకున్నారు.

# తొలిసారిగా భూ అస్తమయం!

హూస్టన్: అత్యంత సుదూరాలకు మానవసహిత వ్యోమనౌక మిషన్‌ను విజయవంతంగా పూర్తిచేసి కొత్త చరిత్ర సృష్టించిన ఆర్టిమిస్--2 ప్రాజెక్ట్ వ్యోమగాములు ఒరియాన్ వ్యోమనౌక నుంచి అరుదైన విషయాలను తమ మదిలో, కెమెరాల్లో నిక్షిప్తంచేసుకుని భూమికి తిరుగు ప్రయాణం ఆరంభించారు. సోమవారం రాత్రి 11.30 గంటలప్పుడు చంద్రుని ఆవలి వైపునకు చేరి చరిత్రలో తొలిసారిగా ఏకధాటిగా దాదాపు ఏడుగంటలపాటు చందమామ అవతలివైపు ప్రాంతాలు, బిలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చంద్రతలం నుంచి దాదాపు 6,545 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తూ వాటి ఫొటోలను వ్యోమగాములు రీడ్ వైస్‌మ్యాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కూచ్, జెరెమీ హాన్సెన్ తమ శక్తివంత నికాన్ కెమెరాలు, ఐఫోన్లలో బంధించారు. ఈ ఫొటోలను నాసా విడుదలచేసింది. ఈ సందర్భంగా చంద్రుని అంచు వెనకాల భూమి అస్తమిస్తున్న ఫొటోనూ ఆర్టిమిస్--2 కమాండర్ రీడ్ వైస్‌మ్యాన్ తమ ఒరియాన్ 'ఇంటిగ్రిటీ'క్యాప్సూల్ కిటికీ గుండా తీశారు. ఇదేకాకుండా వ్యోమగాములకు సూర్యునికి మధ్యలో చందమామ అడ్డుగా వచ్చి ఏర్పడిన అత్యంత అరుదైన సూర్యగ్రహం ఉదీ?వగ్నభరత క్షణాలను సైతం ఆస్ట్రోనాట్స్ తమ కెమెరాల్లో బంధించారు. ఈ చిమ్మచీకట్లో వెనక వైపు నుంచి మెరుస్తూ కన్పించిన బుధుడు, శుక్రుడు, అంగారకుడు, శనిగ్రహాల ఫొటోలనూ తీశారు. అర్ధశతాబ్దం క్రితం అపోలో12, అపోలో 14 మిషన్‌లో భాగంగా దిగ్గజ వ్యోమగాములు చంద్రునిపై దిగిన ల్యాండింగ్‌సైట్‌లనూ వ్యోమగాములు పరిశీలించారు. ఈ సందర్భంగా గతేడాది మరణించిన అపోలో--8 మిషన్‌లో భాగస్వామి, మాజీ వ్యోమగామి జిమ్ లావెల్‌తో గతంలో రికార్డ్‌చేయించిన సందేశాన్ని వ్యోమగాములకు నాసా పంపించింది. "చరిత్రాత్మక రోజు ఇది. ప్రయోగాలు చేస్తూ బిజీగా ఉంటారేమో. అయినాసరే అక్కడి నుంచి అందాలను వీక్షించడం మానకండి"అని ఆయన సందేశం ఇచ్చారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారం లోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8లక్షలకోట్లు అప్పులు చేసి పోయింద ని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు కాళరాత్రి x ప్రాణాలిస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

గుప్పుమంటున్నాయి. అయితే, దీనిపై అధికార ప్రకటన ఏమీ లేదు. మరోవైపు, 'ఇరాన్ నాగరికత మంగళవారం రాత్రితో అంతం కాబోతున్నది. ఇక ఆ నాగరికతను ఎప్పటికీ, ఎవరూ పునరుద్ధరించలేరు' అంటూ ట్రంప్ 'ట్రూత్ సోష ల్' వేదికగా హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఆ దేశంలో 47 ఏళ్లుగా సాగుతున్న దోపిడీ, అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడతామని స్పష్టంచేశారు. తాను వినాశనాన్ని కోరుకోవడం లేదని, కానీ.. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే అది తప్పేలా లేదని రాసుకొచ్చారు. ఇరాన్‌లో పూర్తిస్థాయి అధికార మార్పు రావా లని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. తెలివిమంతులు, తీవ్రవాద వైఖరి అవలంబించని నేతలు అధికారంలోకి రావాలని తాము ఆకాంక్షిస్తున్నామని వివరించారు. ఇరాన్ ప్రజలు గొప్పవారని, వారిపై దేవుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని జోస్యం చెప్పారు. 48గంటల్లో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఆ దేశంలోని వంతెనలు, విద్యుత్ ప్లాంట్లను పేల్చివేస్తామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు కంటే ముందే ఖర్గ్ దీవిపై భీకర దాడి మొదలైంది. ఇరాన్ ఆదాయానికి ప్రధాన వనరైన చమురు నిక్షేపాల దీవి ఖర్గ్‌పై మంగళవారం అమెరికన్ సైన్యం దాడులు ప్రారంభించింది. ఒకేసారి సుమారు 50 చోట్ల పేలుళ్లు సంభవించాయి. ట్రంప్ మునుపటి గడువు ప్రకారం.. అగ్రరాజ్యం హెచ్చరికలకు లోబడి ఇరాన్ మంగళవారం రాత్రి 8 గంటల (ఈస్ట్ టైమ్) కల్లా హోర్ముజ్ జలసంధి తెరవాల్సి ఉంది. కాల్పుల విరమణకు కూడా అంగీకరించాల్సి ఉంది. భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయానికి ఆ గడువు ముగుస్తుంది. ఒకవేళ జలసంధి తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను, వంతెనలను ధ్వంసం చేస్తామనేది ట్రంప్ హుకుం. కానీ, ఇంతలోనే ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఖర్గ్‌పై వైమానిక దాడులను ఉధృతం చేశారు. దీంతో దీవిపై దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దాడులతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రపంచ ఇంధన మార్కెట్ తీవ్ర ఆందోళన నెలకొంది. ఒకవేళ ఖార్గ్ దీవి పూర్తిగా ధ్వంసమైతే, ఇరాన్ ఆర్థికంగా కోలుకునేందుకు కొన్ని దశాబ్దాల సమయం పడుతుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

### దీవి ఇరాన్ రత్నకిరీటం..

ఇరాన్ నుంచి 26 కి.మీ, హోర్ముజ్ జలసంధికి వాయువ్యంగా 483 కి.మీ దూరంలోని లోతైన సముద్ర జలాల్లో ఖర్గ్ దీవి ఉంది. దీవిపై 24 ఇ7 ఇరాన్ సైన్యం నిఘా ఉంటుంది. ఇతర దేశాలకు దీవిలో ప్రవేశం నిషేధం. దీవికి ఇరాన్ రత్న కిరీటం అనే పేరుంది. ఆ దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతయ్యే చమురులో దాదాపు 90 శాతం చమురు దీవి నుంచే ఉత్పత్తి అవుతుంది. దీవి వెంట లోతైన సముద్ర జలాలు ఉండటంతో యుద్ధ ట్యాంకర్ల ప్రవేశం సులభం. అమెరికన్ సైన్యం ఈ అవకాశాలన్నింటినీ వినియోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, అమెరికా దీవిని పూర్తిగా తుడిచిపెట్టేసే అవకాశం ఉంది. ఇరాన్ ప్రధాన ఆర్థిక మూలాన్ని దెబ్బతీసేందుకే అమెరికా ఈ దీవిని ఎంచుకుంది.

### ఇరాన్‌లో విధ్వంసం.. -పౌరుల మృతి..

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా మంగళవారం ఇరాన్‌పై వైమానిక దాడులు చేశాయి. దాడుల్లో అనేక వంతెనలు, రైల్వే మార్గాలు ధ్వంసం అయ్యాయి. ఖాషాన్ నగరంలోని యాహ్యా అబాద్ రైల్వే వంతెన కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. షహ్రియార్ నగరంలోని నివాస ప్రాంతాలపై జరిగిన దాడుల్లో తొమ్మిది మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. అల్బోర్జ్ ప్రాంతంలో దాడుల్లో 18 మంది వరకు మృతిచెందారు. ఖరాజ్ నగరంలో దాడుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

### అంతర్జాతీయ సంక్షోభం.. ఆందోళనలు

పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం వల్ల ఇంధన కొరత ఏర్పడి శ్రీలంక ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు 320 మిలియన్ డాలర్ల రాయితీ ప్యాకేజీ ప్రకటించింది. యుద్ధ తీవ్రత పెరిగితే ఇంకా అనేక దేశాలు ఇంధన కొరత సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన మార్గం. ప్రపంచ దేశాలకు సరఫరా అయ్యే ముడిచమురులో మూడో వంతు దీని గుండానే రవాణా అవుతుంది. అమెరికా సైన్యం తీసుకోబోయే సైనిక చర్యలను ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ఊపిరి బిగబట్టి గమనిస్తున్నాయి.

### అణు దాడుల వార్తల్లో నిజం లేదు!

ఇరాన్‌పై తాము అణు దాడులు చేయబోతున్నామన్నా మనేవి, కేవలం వదంతులు మాత్రమేనని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. తమ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల తమ అమ్ములపొదిలో ఎన్నో రకాల ఆయుధాలు ఉన్నాయని, వాటిని ప్రయోగించడానికి వెనుకాడమన్నది వాస్తవమేనని, కానీ.. వ్యాఖ్యలకు అర్థం అణు బాంబుల ప్రయోగం కాదని తేల్చిప్పింది. ఇరాన్ విషయంలో అణు బాంబుల ప్రయోగమనే ఆలోచనే అమెరికాకు లేదని స్పష్టం చేసింది.

### 48గంటలు బయటకు రావొద్దు: ఇండియన్ ఎంబసీ

అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం భారతీయులకు కీలక సూచనలి చ్చింది. 48 గంటల పాటు భారతీయులందరూ ఇళ్లలోనే ఉండాలని, ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేసింది. విద్యుత్ ప్లాంట్లు, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. భారీ భవన సముదాయాల్లో ఉన్నవారు వెంటనే, సాధారణ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. ఏదైనా ప్రయాణం చేయాల్సి వస్తే, తప్పకుండా రాయబార కార్యాలయం అనుమతి తీసుకోవాలని కోరింది. అత్యవసర సాయం కోసం ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. అధికారిక వెబ్‌సైట్లలో ఎప్పటికప్పుడు సమాచారం అప్‌డేట్ చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు 8 వేల మంది భారతీయులు ఉన్నారు. వీరిలో 1,862 మందిని ఇప్పటికే, భారత ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించింది.

## ప్రాణాలిస్తాం!

**1.4 కోట్ల మంది పౌరులు ప్రాణత్యాగానికి సిద్ధం**

**ఒక్క అడుగైనా తగ్గం.. లొంగిపోయే ప్రసక్తే లేదు**

**విద్యుత్ కేంద్రాల వద్ద మానవహారాలు చేపడతాం**

**ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్**

**ట్రంప్ హెచ్చరికలపై తీవ్ర వ్యాఖ్యలు**

టెహ్రాన్, ఏప్రిల్ 7: 'అమెరికా విధించిన గడువుకు మేం తలొగ్గం. ఒక్క అడు గైనా వెనక్కి తగ్గం. లొంగిపోయే ప్రసక్తే లేదు. మా ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతాం. 1.4 కోట్ల ఇరానీయన్లు ప్రాణత్యాగానికి సిద్ధంగా ఉన్నారు. విద్యుత్ కేంద్రాలు, ముఖ్యమైన మౌలిక సదుపాయాల వద్ద మా పౌరులు మానవహారాలు చేపడతారు' అంటూ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు.తాము ఇప్పటి వరకు ఎంతో సహనంతో ఉన్నామని, ఇకపై ఉండబోమవని తేల్చిచెప్పారు. ఇరాన్ నాగరికతను అంతం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల తర్వాత మసౌద్ ఈ మేరకు 'ఎక్స్' వేదికగా భావోద్వేగ పూరిత పోస్ట్ పెట్టారు. ఒక దేశ నాగరికతను అంతం చేసి, తిరిగి రాతియుగానికి పంపిస్తామని ఒక దేశాధినేత ప్రకటించడం దారుణమని, ఆ ప్రకటన యుద్ధ నేరం కిందకు వస్తుందని అభ్యంతరం వ్యక్తం చేశారు.

నేరగాళ్ల ముందు మోకరిల్లేవారు, అప్పు డు కాకపోయినా భవిష్యత్తులో మూల్యం చెల్లించు కుంటారని, అది చరిత్ర అనేకసార్లు రుజువు చేసిందన్నారు. తమది యుద్ధోన్మాదం కాదని, కేవలం ఆత్మగౌరవ పోరాటమేనని స్పష్టంచేశారు. అమాయక బాలలను పొట్టన పెట్టుకున్న అమెరికా బాగుపడదని, ఆ దేశ ప్రతిష్ఠ ఇకపై దారుణంగా దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. ఇకపై అమెరికాతో ఇరాన్‌కు ఎలాంటి చర్చలు ఉండవని ప్రకటించారు. అన్నిరకాల దౌత్యపరమైన మార్గాలనూ మూసివేస్తున్నట్లు స్పష్టం చేశా రు. మధ్యవర్తిత్వం వహించే దేశాలన్నీ ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

### దేశమంతటా ఉత్కంఠ.. ఆందోళన

తాజా ఉద్రిక్తతలతో టర్కీ, జపాన్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విఫలమైనట్లే అనేది స్పష్టమవతున్నది. అమెరికా విధిస్తున్న డెడ్ లైన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇరాన్ ప్రజలంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్నారు. ఎవరు ఉన్న చోట వారు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఒకవైపు దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రజల్లో ధైర్యం నింపేందుకు అనేక ప్రకటన విడుదల చేస్తున్నారు. అవి కొంతవరకూ ఊరటనిస్తున్నాయి. విద్యుత్ కేంద్రాలు, ముఖ్యమైన మౌలిక సదుపాయాలను కాపాడుకునేందుకు, ఆయా చోట్ల ప్రజలు మానవహారాలుగా ఏర్పడాలని మసౌద్ పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు దేశనలుమూలల నుంచీ మద్దతు లభించింది.

### అపస్మారక స్థితిలో సుప్రీం కమాండర్

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మజ్తబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై అంతర్జాతీయ మీడియాలో విస్తృతమైన కథనాలు ప్రసారమవుతున్నాయి. ఆయన అపస్మారక స్థితిలో ఉన్నారని, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారనేది కథనాల సారాంశం. ఇరాన్ పవిత్ర నగరమైన కోమ్‌లో చికిత్స పొందుతున్నారని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి.


# విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 07**



ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.




భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి పాత్రను తగ్గించడానికి, వక్రీకరించడానికి కొన్ని వర్గాలు ప్రయత్నించిన దాఖలాలు ఉన్నాయి. ఆయనను దేశ స్వాతంత్ర్యానికి వ్యతిరేకిగా చిత్రీకరించడం, ఆంగ్లేయ పాలనకు అనుకూలుడిగా ప్రచారం చేయడం--- ఇవి నిజానికి అజ్ఞానం, అపార్థం మరియు ఉద్దేశపూర్వక దుష్ప్రచారాల ఫలితాలే. సమాజంలో ఒక వాస్తవం మనం ఒప్పుకోవాలి---చాలామంది ప్రజలు ఆలోచించకుండా వినబడిన మాటలను నమ్మే అలవాటులో ఉన్నారు. రెడీమేడ్ సిద్ధాంతాలు, నినాదాలు నిజమని భావించడం వల్లే అంబేడ్కర్ వంటి మహనీయులపై అపోహలు పెరిగాయి. నిజాన్ని ఆలస్యంగా, అబద్ధాన్ని త్వరగా స్వీకరించే స్వభావం సమాజాన్ని తప్పుదోవ పట్టించింది. అంబేడ్కర్ గారి దేశభక్తి ఇతర సమకాలీన నాయకులకంటే లోతైనది, దూరదృష్టి గలది. ఆయనకు స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటీష్ పాలన నుండి విముక్తి మాత్రమే కాదు---సామాజిక సమానత్వం, న్యాయం, స్వాభిమానం కూడా కావాలి. ఆయన ప్రశ్న సూటిగా ఉండేది: "స్వతంత్ర భారతదేశంలో అధికారం ఎవరి చేతుల్లోకి వెళ్తుంది? పీడిత వర్గాలకు నిజంగా న్యాయం జరుగుతుందా?"

అంటరానివారిని హిందూ సమాజపు దయాదాక్షిణ్యాలపై వదిలేయడం ఆయనకు ఆమోదయోగ్యం కాదు. అందుకే ఆయన రాజ్యాంగంలో పీడిత వర్గాల హక్కులను బలంగా స్థాపించారు. కాలమే ఆయన ఆలోచనల సత్యాన్ని నిరూపించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కుల వివక్ష, అసమానతలు కొనసాగుతుండడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. భారతదేశం ఒకే జాతి కాదని, అనేక కులాలు, వర్గాలు, విభిన్నతలతో కూడిన సమాజమని అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. "మనమంతా ఒకే జాతి కాదు, కానీ ఒకే జాతిగా మారేందుకు ప్రయత్నిద్దాం" అనే ఆయన భావజాలం నేటికీ ప్రామాణికం. కానీ ఆ చేదు నిజాలను అంగీకరించే ధైర్యం చాలామందిలో లేకపోవడం దురదృష్టకరం. బ్రిటీష్ పాలకులే అన్ని విభేదాలకు కారణమని చెప్పి తప్పించుకునే వాదనలు కాలక్రమంలో నిలబడలేకపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సమస్యలు కొనసాగుతుండటం వల్ల అంబేడ్కర్ ఆలోచనలు ఎంత నిజమో మరింత స్పష్టమైంది. అంబేడ్కర్‌ను విమర్శించినవారు చరిత్రను అర్థం చేసుకోలేదు. ఆయనను తిరస్కరించినవారు నిజానికి సామాజిక న్యాయం పట్ల ఉన్న బాధ్యతను తిరస్కరించారు. నేటి భారతదేశంలో సమానత్వం, న్యాయం, సాంఘిక ఐక్యత గురించి మాట్లాడాలంటే అంబేడ్కర్ ఆలోచనలను అర్థం చేసుకోవడం తప్పనిసరి.

**-- డా. మార్షల్ దుర్గం నగేష్**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమతా సైనిక దళ్, తెలంగాణ**



## వేసవిలో తాగునీటి సమస్యపై బోర్ మరమ్మత్తులు చర్యలు

23 వార్డ్ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు

**సూర్యాపేట ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీ నందు లో వేసవిని దృష్టిలో పెట్టుకొని వార్డు ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి వహించి పట్టణ చైర్మన్ దొంతగాన శ్రీనివాస్ గౌడ్ సహకారంతో చర్యలు చేపట్టిన 23 వార్డ్ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు వార్డ్ లో ఉన్న చింతల బజార్, ఎల్లమ్మ పుట్ట మరియు ఎన్టీఆర్ బజార్ ప్రైమరీ స్కూల్ దగ్గర ఉన్న మంచినీటి బోర్ మరమ్మత్తులు చేసి వార్డు ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా అదేవిధంగా ఎండాకాలం మంచినీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మంచినీటి బోరును మరమ్మత్తులు చేపించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పల్లపు నరసింహారావు బోడ వరలక్ష్మి సర్విశెట్టి సత్యవతి నాగేళ్ల క్రాంతి కుమార్ పల్లపు సావిత్రి గంద్రపు సుజాత తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలి

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 7**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జె డ్ పి హెచ్ ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ విద్యార్థులు. ఈ సందర్భంగా వారు ప్రథమ చికిత్స, పోషకాహారం, దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలు, శరీర అవయవాల పట్ల అవగాహన, సీ పీ ఆర్ పైన అవగాహన, అమ్మాయిల యొక్క ప్రత్యేక సమస్యల పైన ఇలా దాదాపుగా 27 అంశాల పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాల్ల అమర్ నాథ్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# చిరుగు పాతల బరువు బ్రతుకుల నేతగాళ్ళ"పై ప్రభుత్వం ఎందుకు పగబట్టింది?

**(వి.వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 7**



ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న చేనేత కార్మికులపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం, మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారి వారి జీవనాన్ని మరింత కష్టాల్లోకి నెట్టింది. 2026--27 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీకి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్‌ను రద్దు చేయడం చేనేత వర్గాల్లో తీవ్ర నిరాశను కలిగించింది. అంతేకాకుండా సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీకి ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వకపోవడం ఇటు టెస్కో, అటు చేనేత కార్మికులను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తోంది. ఒకవైపు నేతన్న అప్పులబాధతో సతమతమవుతుండగా, ఈ నిర్ణయాలు "పుండుమీద కారం చల్లినట్లు" వారి బాధను మరింతగా పెంచుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ నిర్ణయం వల్ల ఎన్నో చేనేత కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం 'కంచంలోని కూడును లాక్కున్నట్లుగా' ఉంది. ఆర్డర్‌ను రద్దు చేయాల్సిన అవసరం ఏముంది? చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాల్సిన ప్రభుత్వమే చేతికందిన పనిని లాక్కుంటే చేనేత కార్మికుల పరిస్థితి ఏంటి? అయితే, ఇలాంటి సంక్షోభాలే చేనేత వర్గం సహనాన్ని, పోరాటస్ఫూర్తిని పరీక్షించే సందర్భాలు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా, చేనేత కార్మికులు ఎప్పుడూ వెనుదిరగలేదు. ప్రభుత్వం గతాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వాతంత్ర్యం రాకముందు చేనేత రంగం దేశానికి వెన్నుముకగా పనిచేసిందన్న విషయాన్ని విస్మరించడం సమంజసం కాదు. అంతేకాదు, తెలంగాణ రాష్ట్ర స్థాపన కోసం జరిగిన ఉద్యమంలో కూడా చేనేత వర్గం ఎనలేని సేవలు అందించింది. స్వరాష్ట్రం కోసం చేనేత కార్మికులు ప్రాణత్యాగాలు చేశారన్న విషయం ప్రభుత్వం మరిచిందేమో గానీ, ప్రజలు మాత్రం ఎప్పటికీ మరిచిపోలేరు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత కీలక పాత్ర పోషించింది. విదేశీ వస్త్రాల బహిష్కరణకు పిలుపునిచ్చినప్పుడు, దేశవ్యాప్తంగా చేనేత ఉద్యమం ఉవ్వెత్తున ఒక జ్వాలలా వ్యాపించింది. మహాత్మా గాంధీ ఇచ్చిన స్వదేశీ పిలుపుతో ప్రతి ఇంట్లో చరఖా తిరిగింది. ఖాదీ కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు, దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని మహాత్మా గాంధీ పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. చేనేత రంగం ద్వారా దేశం ఆర్థికంగా బలపడటమే కాకుండా, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన ప్రతిఘటనగా మారిందన్న విషయం ప్రభుత్వం విస్మరించింది. ఏళ్లు గడిచినా మహాత్ముడి ఆకాంక్షలు నెరవేరకపోవడం నిజంగా బాధాకరమైన విషయం. చేనేత కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పరిశీలిస్తే, కొత్త హామీలు గురించి పక్కన పెడితే, ఉన్నవే క్రమంగా కనుమరుగవుతున్నాయనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది.

**ఇచ్చిన హామీలను ఒకసారి గమనిస్తే---**

1. స్కూల్ యూనిఫార్మ్, దుప్పట్లు, ఇతర ప్రభుత్వ అవసరాలకు చేనేత వస్త్రాల వినియోగం పెంచుతూ ప్రభుత్వ ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చారు.
2. "నేతన్నకు చేయూత" వంటి పథకాల ద్వారా నేరుగా నగదు సహాయం అందించి, కార్మికుల ఆదాయం పెంచుతామని చెప్పారు.
3. ముడి సరుకులైన నూలు, రంగులను తక్కువ ధరకు అందిస్తామని హామీ ఇచ్చారు.
4. తక్కువ వడ్డీ రుణాలు, అప్పుల భారం తగ్గించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
5. చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ కల్పించి, ఆన్‌లైన్ అమ్మకాలకు సహాయం చేస్తామని ప్రకటించారు.

అయితే, ఈ హామీల్లో నిజంగా ఎన్ని అమలయ్యాయి అన్నది ప్రతి నేత కార్మికుడికి బాగా తెలుసు. హామీలు కాగితాలకే పరిమితం తప్ప అమలుకు నోచుకోకపోవడం చేనేత వర్గంలో నిరాశను మరింతగా పెంచింది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు ప్రజల్లో ఆశలను రగిలిస్తాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత అవి అమలు కావు, ఆవిరి అయిపోతాయి. హామీల అమలు అనే అంశం నేటి రాజకీయాల్లో ఒక చేదు వాస్తవంగా మారింది. "చెప్పేది ఒకటి, చేసేది మరోటి" అన్న భావన ప్రజల్లో బలపడుతోంది. ఈమధ్య కాలంలో ఓటు బ్యాంక్ రాజకీయాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ప్రతి వర్గాన్ని ఆకట్టుకునేలా పెద్ద పెద్ద హామీలు ఇస్తారు. కానీ అవి అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు చేపట్టకపోవడం ఫలితంగా హామీలు కాగితాలపైనే మిగిలిపోతాయి. అంతేకాకుండా ప్రభుత్వాలు అనేక రంగాల్లో ఖర్చులు పెరుగుతున్నాయని చెప్పి, ఇచ్చిన హామీల అమలును వాయిదా వేస్తున్నాయి. కానీ ఇదే సమయంలో ఇతర ప్రాధాన్యాలపై ఖర్చులు కొనసాగుతుండడం ప్రజల్లో సందేహాలు కలిగిస్తుంది. హామీల అమలుపై సరైన మానిటరింగ్ లేకపోవడం బాధ్యతా లోపం అని చెప్పక తప్పదు. ఎవరు బాధ్యత వహించాలన్న స్పష్టత లేకపోవడం వల్ల అవి క్రమంగా మరుగున పడుతున్నాయి. ఎన్నికల తర్వాత నాయకులపై ఉన్న ఒత్తిడి తగ్గిపోవడంతో, హామీల ప్రాముఖ్యత కూడా తగ్గిపోతుంది. హామీలు ఇవ్వడం సులభం, కానీ వాటిని అమలు చేయడం నిజమైన నాయకత్వం. నేటి రాజకీయాల్లో మాటలకు మించి కార్యాచరణకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఉంది. ఊకదంపుడు ఉపన్యాసాలతో నోటికొచ్చిన హామీలు ఇస్తూ, నేత కార్మికులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారనే భావన బలపడుతోంది. చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన కృషి కనిపించకపోవడం ఆవేదనకరమైన విషయం. "దయలేని అత్తకి దండం పెట్టినా తప్పే" అన్నట్లు దయలేని ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా ఏమి లాభం, చేనేత కార్మికుడికి కన్నీరే తప్ప! ఇకనైనా నేత కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారికి సరైన న్యాయం అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

**కె.బి -రామ్మోహన్ పద్మశాలి**
**ఉపాధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్యవేదిక**



## బొంకూరి మధుకు పరామర్శ

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డా. నగేశ్

**గోదావరిఖని, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

ఆలిండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధును సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేశ్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రిలో మధు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని, ప్రస్తుతం గోదావరిఖనిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ?విషయం తెలుసుకున్న నగేశ్ తన భార్యతో కలిసి మధు నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య చికిత్సలు, అందుతున్న సేవలపై ఆరా తీశారు. అంబేడ్కర్ ఆశీస్సులతో మధు త్వరగా కోలుకోవాలని, తిరిగి ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గం ప్రమీల నగేష్, బీఎస్పీ నాయకులు రవి, గూడూరి లవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.





**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 7 (ప్రజా తీర్పు )**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు . క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు

### శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట, ఏప్రిల్ 07 (ప్రజాతీర్పు)**

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా దాదాపు 13 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు భక్తులకు సహకరించినటువంటి జమ్మికుంట కాటన్ మిల్లర్స్, పారాబోయిల్డ్ రైస్ మిల్లర్స్, రా రైస్ మిల్లర్స్ అన్నదాన కార్యక్రమం,అన్ని శాఖల అధికారులకు జిల్లా యంత్రాంగానికి,పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ యాజమాన్యం, రెవెన్యూ శాఖ 108,మున్సిపాలిటీ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, 18గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు,అర్చకులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి కృతజ్ఞతలు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ వారికి వారి కుటుంబానికి ఆ సీతారామచంద్ర స్వామి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మా పాలకవర్గం తరఫున కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి,ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బోడుప్పల్ శ్రీ చైతన్య బాలురుల జూనియర్ కళాశాలలో దారుణం

**బోడుప్పల్, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య బాలురుల జూనియర్ కళాశాలలో బీసీ ఆర్గనైజేషన్ తో కలిసి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు దిగారు. త్రాగునీరులో బల్లులు వస్తున్నా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో ఫ్యాకల్టీ సరైన విధంగా లేకపోవడం, అందిస్తున్న ఆహారం మరియు తాగునీరు నాణ్యత లేకపోవడంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీ సంఘాల మద్దతుతో విద్యార్థులు నిరసన చేపట్టి, తమ సమస్యలను బయటపెట్టారు. కళాశాలలో అందిస్తున్న ఆహారంలో, తాగునీటిలో బల్లులు వంటి అనారోగ్యకర పదార్థాలు కనిపిస్తున్నాయని విద్యార్థులు ఆరోపించారు. ఈ విషయంపై కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. అదేవిధంగా, తమను విద్యార్థులుగా గౌరవించకుండా కళాశాల సిబ్బంది అసభ్యంగా మాట్లాడుతున్నారని కూడా విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మర్ హాలిడేస్ సమయంలో కూడా కళాశాలను నడుపుతూ, సరైన విద్యా సదుపాయాలు మరియు ఆహారం అందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారాలు వెంటనే జోక్యం చేసుకుని కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, బీసీ ఆర్గనైజేషన్ నాయకులు డిమాండ్ చేశాయి.




## తెలంగాణా గ్రామీణ జీవన శైలికి దర్పణం... కాపు రాజయ్య

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 7**

తెలంగాణ గ్రామీణ జీవన చిత్రకళా నైపుణ్యాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన తెలంగాణ చిత్ర కళాకారుడు కాపు రాజయ్య 101వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో కాపు రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " తెలంగాణా గ్రామీణ జీవన చిత్రకళా శైలికి జాతీయ స్థాయిలో వన్నె తెచ్చిన చిత్రకారుడు కాపు రాజయ్య అని, కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్దిపేటలో ఏప్రిల్ 7, 1925 న ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడని, చిన్నప్పటినుండి చిత్రకళ పట్ల మిక్కిలి ఆసక్తి ఉన్న రాజయ్య గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ హైదరాబాద్ నందు డిప్లొమా చేసి ఉపాధ్యా య వృత్తిని చేపట్టాడని, తన కుంచెతో తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని అద్భుతంగా చిత్రించారని, ఆయన రూపొందించిన చిత్రాన్ని లండన్ నుండి వెలువడే ఒక పత్రిక ముఖచిత్రంగా ప్రచురించిందని, 1962 సంవత్సరంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాపు రాజయ్య ను ఘనంగా సన్మానించిందని, తెలంగాణా మట్టి వాసనలను తన కుంచె కు అద్దిన రాజయ్య ప్రజా కళాకారుడిగా కీర్తింపబడ్డాడని, ప్రభుత్వ సన్మానాల కంటే ప్రజల అభిమానానికి విలువనిచ్చేవారాయన అని, నిజాం కాలం మొదలుకొని ములుగు పోలీసులు విద్యార్థులపై చేసిన అఘాయిత్యాల వరకు ఎన్నో వాస్తవ సంఘటనలను, గ్రామీణ పేదల జీవన విధానాలను తన కుంచతో మహాదద్భుతంగా చిత్రించారని, ఆయన ఎన్ని దేశాలు తిరిగి వచ్చినా, మరెన్నో సన్మానాలు, పురస్కారాలు అందుకున్నా లాల్చీ, పైజామాతో సైకిల్ పై తిరుగుతూ జనంతో మమేకమై సాదాసీదా జీవితాన్నే గడిపాడని, సిద్దిపేటలో ఒక ఆర్ట్ మ్యూజియం స్థాపించారని, ఎందరో విద్యార్థులకు చిత్రకాలలో మెలకువలు నేర్పారని, కడవరకూ గ్రామీణ జీవన విధానానికి కట్టుబడి జీవించారని, అందుకే తన కుంచెను అంకితం చేశాదని, ఆయన ఆగస్టు 20, 2012 న తుదిశ్వాస విడిచారని, అచ్చమైన తెలుగు జానపద సృష్టి కాపు రాజయ్య అని, బతుకమ్మ, బోనాలు, ఎల్లమ్మ, జోగి లాంటి అచ్చమైన తెలంగాణ పండగలే కాదు వీధి నాటకం, బుర్రకథ, శారదగాండ్లు లాంటి తెలుగు కళా వారసత్వ సంపదలను భారతీయ కళా సేవకు మొదటగా పరిచయం చేశారని, అంతేకాదు సుబ్బండ వర్ణాల కుల వృత్తుల్లో జీవిత సౌందర్యాలను, ఆటుపోట్లను, భారతీయ కళా చరిత్రలో దృశ్యబద్ధం చేసింది రాజయ్యే నని, రాజయ్య చేసిన కళా జీవన కృషికి తెలుగు జాతి చేతులెత్తి నమస్కరించాల్సిందేనని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ

**జమ్మికుంట, ఏప్రిల్ 07 (ప్రజాతీర్పు)**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ,వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ తో కలిసి వావిలాల గ్రామంలో సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరి ఆరోగ్యం మన అందరి బాధ్యత,ఆరోగ్యపు అలవాట్లు సిరిసంపదకు తొలి మెట్లు,నేటి ఆడపిల్ల రేపటి అమ్మ, ఆడపిల్లలు దేశానికి గర్వ కారణం, వ్యాధి నిరోధక టీకాలు పిల్లల పాలిట వరాలు,బాల్య వివాహాలు చట్టరీత్యా నేరాలు,ఎండలోకి వెళ్ళవద్దు వడదెబ్బకు గురి కావొద్దు,సరదా సరదా సిగరెట్టు నరకానికి తొలిమెట్టు,త్రాగే నీరు సురక్షితమైతే మనము సురక్షితమే వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక,మానసిక ఆరోగ్యం, వ్యాధి నివారణపై అవగాహన కల్పించడంతోపాటు "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో, పౌష్టికాహారం, వ్యాయామం, పరిశుభ్రత ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన అలవాట్లు తక్కువ ఉప్పు,వ్యాయామం ప్రోత్సహించడం, వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించడం తో పాటు శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును పెంపొందించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ, సర్పంచ్ కొండా అర్జున్, ఉప సర్పంచ్ చేపూరి సతీష్, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ప్రిన్సిపాల్ సిద్దూ జర్జ్, బీనా, ఫార్మాసిస్ట్ రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, రేష్మ అంగన్వాడీ టీచర్, సుమలత, మణి, రమ, పుష్పలత, మల్లేశ్వరి, లక్ష్మి ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జగిత్యాల మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ వరుస దాడులు

- అవినీతి ఆరోపణలపై 9 గంటలకు పైగా తనిఖీలు
- సిబ్బంది ఫోన్లు స్వాధీనం
- వరుస దాడులు చేసిన తీరు మారని సిబ్బంది...

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 7**

జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఏసీబీ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. పలు విభాగాల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. దాడుల సందర్భంగా కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి సమాచారాన్ని బయటకు పంపకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కార్యాలయంలోని పత్రాలు, ఫైళ్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. పట్టణంలో అనుమతుల మంజూరు, నిర్మాణాల అనుమతుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఏసీబీకి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అక్రమాలపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని ఏసీబీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దాడులతో మున్సిపల్ కార్యాలయ సిబ్బందిలో కలకలం రేగింది. పట్టణ ప్రజలు మాత్రం ఈ చర్యలను స్వాగతిస్తూ, అవినీతి నిర్మూలనకు ఇది మొదటి అడుగు కావాలని అభిప్రాయపడుతున్నారు. అయితే ఉదయం నుంచి రాత్రి వరకు అధికారులు ఇంకా తనికీలు నిర్వహిస్తుండడం తో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ తనిఖీలో డి ఎస్ పి విజయ్ కుమార్ తో పాటు అధికారులు ఉన్నారు.

# మూడుపులు తీసుకుని షాపులు కేటాయించడం దుర్మార్గం

### ఉస్మానియా మసీదు షాప్ కేటాయింపుపై ఆర్ డి ఓ కార్యాలయంలో మెమొరాండం

**సూర్యాపేట, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**



హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ప్రత్యక్షమవడంతో, 5 నెంబర్ షాపులు అనధికారికంగా అప్పజెప్పేలా ప్రణాళిక చేస్తున్నారన్న అనుమానంతో హుజూర్నగర్ ముస్లిం యువకులు,పెద్దలు భారీగా ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆర్డీవో సమక్షంలోనే ఐదవ నంబర్ షాపు అక్రమంగా కేటాయించారని వాదోపవాదాలకు దిగారు. ఆర్డీఓ కలగజేసుకోవడంతో ముస్లింలు 15 రోజుల సమయం కోరడం జరిగింది. అందుకు ఆర్డిఓ అంగీకరించడంతో ముస్లిం యువకులు వెనిదిరిగారు వివరాలకు వెళితే హుజూర్ నగర్ పట్టణంలో ఉస్మానియా మసీదు కాంప్లెక్స్‌లోని షాప్ నెం.5 కేటాయింపుపై తీవ్రమైన వివాదం రగులుతోంది. నిబంధనలను పక్కనబెట్టి, రహస్యంగా షాపును ఒక వ్యక్తికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం బయటపడటంతో ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం,అనారోగ్య కారణాలతో ఖాళీ అయిన ఈ షాపును వక్ఫ్ బోర్డు అధికారులు సీజ్ చేసినప్పటికీ, ఎటువంటి బహిరంగ ప్రకటన లేకుండా,సుమారు 20 మంది కి పైగా పేద ముస్లిం సోదరులు వక్ఫ్ బోర్డుకి ధరఖాస్తులు చేసినప్పటికి, వారి దరఖాస్తులను పక్కనపెట్టి రాజకీయ పలుకుబడితో ఏకపక్షంగా కేటాయించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు,ఈ కేటాయింపులో భారీగా డబ్బులు చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమాలపై స్పందించిన ముస్లింలు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు లేఖ రాస్తూ,వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులకు కూడా హెచ్చరికలు జారీ చేస్తూ,షాప్ కేటాయింపును తక్షణమే నిలిపివేయాలని గట్టిగా కోరారు. ఇలాంటి రహస్య కేటాయింపులు కొనసాగితే హుజూర్ నగర్‌లో శాంతిభద్రతలు దెబ్బతింటాయి. గతంలో జరిగిన ఉద్రిక్త పరిస్థితులను మళ్లీ పునరావృతం చేసుకునే ప్రమాదం ఉంది అంటూ స్థానిక ముస్లిం పెద్దలు హెచ్చరించారు.

**ముస్లింల ప్రధాన డిమాండ్లు**

**అక్రమ కేటాయింపును వెంటనే రద్దు చేయాలి**

**షాపుల కేటాయింపు పూర్తి పారదర్శకతతో నోటిఫికేషన్ విడుదల చేయాలి**

**మంత్రి సమక్షంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**

**"లక్కీ డ్రా"విధానంలో అర్హులకు షాప్ కేటాయించాలి**

అదేవిధంగా,మసీదు కమిటీ ఎన్నికలు వెంటనే నిర్వహించి, కొత్త కమిటీకి బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. మసీదు ఆదాయాన్ని స్థానిక అభివృద్ధికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. ముస్లింల హెచ్చరిక ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించకపోతే, నోటిఫికేషన్ ఇవ్వకపోతే మాజీ మసీదు కమిటీ ప్రతినిధులు ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ప్రకటించారు. ఈ ఉద్యమానికి పట్టణంలోని ముస్లిం పెద్దలు,యువత పూర్తి మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఆర్‌డీవో కార్యాలయానికి మెమొరాండం సమర్పించి, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మసీదు ఆస్తులపై రాజకీయాలు, అవినీతి సహించమని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. హుజూర్ నగర్‌లో ఈ వ్యవహారం పెద్ద ఎత్తున ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. అధికారులు ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో షఫీ రజాలి బాబా అలీ సమీర్ అజార్ నసీర్ అయ్యూబ్ మున్నా సోహెల్ ముక్కీద్ హన్ను సలీం పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి

- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు
- స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్న కలెక్టర్

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 07 (ప్రజా తీర్పు )**



మంగళవారం ,ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హవేలీఘనాపూర్ మండలంలోని సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. "ఽశీస్త్రవీష్త్రవతీ టశీతీ ఎముశ్రీష్త -- ౫ఖఅఎ ఔఓష్త్ర వాఎఅవఅఎవ" అనే థీమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను తప్పనిసరిగా అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, మిల్లెట్ ఆహారం, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందని, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ,స్థానిక సర్పంచ్ ,పిహెచ్సి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ గూర్చి అధికారులకు అవగహన

**సిద్దిపేట, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ గూర్చి తహశీల్దార్లు, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ డి విజయ్ భార్గవ్, గృహ నిర్మాణ శాఖ పిడి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ రుణాల ప్రణాళికలో భాగంగా అప్లై చేసుకున్న దరఖాస్తులను ఆధారంగా మండలానికి కేటాయించిన యూనిట్లకు లబ్ధిదారులను ఫీల్డ్ వెరిఫై చేసి అర్హులైన వారికి నిర్దిష్ట సమయంలో లబ్ధిదారులకు అందజేయాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. పాలు ఇచ్చే జంతువులు, సోలార్ యూనివర్సల్ యూనిట్ల అధిక ప్రాధాన్యత సబ్సిడీ ఉన్నందున ఏ ఒక్క యూనిట్ కూడా మిగలకుండా గ్రౌండింగ్ చేయించాలి. రుణాల గ్రౌండింగ్ లో మండల స్థాయిలో కమిటీ ఆమోదయోగ్యం చేశాక జిల్లా స్థాయి కమిటీలో చర్చించి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. ఎస్ బి ఎం గ్రామీణ్ పథకం లో గృహ నిర్మాణాలలో ఉపాధి అవకాశం కోసం సెంట్రింగ్, ఇటుకల తయారీ మంజూరైన యూనిట్లకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు. ఐఎచ్ఎచ్ పథకంలో ఇందిరమ్మ ఇళ్లకు 12,000 రూపాయలు స్టేట్ గవర్నమెంట్ అందజేస్తుందనీ 519 యూనిట్లకు మాత్రమే గ్రౌండింగ్ చేశారని 2 రోజుల్లో మిగతా యూనిట్లు గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల శాతం తప్పనిసరిగా పెంచాలని ప్రతి రోజు ఒక గ్రామం ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. సెన్సెస్ - 2026 గృహ గణనకు సంబంధించి బ్లాక్ క్రియేట్ ప్రక్రియ ఏప్రిల్ 13 వరకు పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల్లో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో తప్పనిసరిగా మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో మన జిల్లా గ్రౌండింగ్ లో ముందువరుసలో ఉందని గ్రౌండింగ్ అయిన ప్రతి ఇల్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. మార్కింగ్ ఇచ్చి ఇంటి పనులు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రామాల వారిగా సమావేశాలు నిర్వహించి వారితో ఇల్లు మొదలు పెట్టించి నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రౌండింగ్ అయిన నిర్మాణాలు బేస్మెంట్, గోడలు, స్లాబ్, ప్లాస్టింగ్ స్థాయిలో మండలాల్లో నిర్మాణాలను తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఎలాంటి సమస్యలు ఎదురైన ఎంపీడీఓ ల వద్దకు వెళ్లి పరిష్కరించుకోవాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా స్లాబ్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి మండల స్థాయిలో ఏప్రిల్ 16 తేదీన మండల సభ నిర్వహణ రోజు వివరించాలని, ఏప్రిల్ 30 వరకు ఒక లక్ష్యం పెట్టుకొని గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆయా స్థాయిలో పూర్తి కాగానే ఏఈ వెంటనే పర్యవేక్షణ చేసి పోటో క్యాప్చర్ చెయ్యాలని తెలిపారు. పే మెంట్ వివరాలు సైతం ఎల్లపుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. వేసవి కాలం కావున నిర్మాణానికి మంచి సమయం కావున అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇండ్ల పూర్తి చేయించాలని తెలిపారు. మున్సిపాలిటీల్లో గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జిల్లాలో పూర్తయి లబ్ధి దారులకు అందించిన రెండు పడక గదులు లబ్ధిదారుల వివరాలతో పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. కొంత మంది అక్రమంగా ఉంటున్న రెండు పడక గదుల ఇండ్లలో వారి వివరాలను ఫీల్డ్ విసిట్ చేసి నిజమైన అర్హులైతేనే వారికి ఇల్లు కేటాయించాలని అర్హులు కాకపోతే ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించారు.

# పెగడపల్లి మండలంలో డి హెచ్ పి ఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పెగడపల్లి ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**



డి హెచ్ పి ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలో పోస్టర్ ఆవిష్కరణ పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వరంగల్ నగరంలో రాష్ట్ర రెండవ మహాసభలు 17 18 తేదీల్లో వరంగల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయండి వాల్ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల.భూమేశ్వర్ మాట్లాడుతూ దళితులను రక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని పూర్తిగా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు దళితులకు సంబంధించిన రాజ్యాంగ చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని నిరుపేద దళితులకు అన్యాయం జరుగుతుందని అన్నారు స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ దళితుల దళితులపై జరుగుతున్న దాడులు ఆగట్లేదని తలరాతలు మారలేదని అన్నారు ఇంకా కొన్ని గ్రామాల్లో అంటరానితనం కుల వివక్షత కొనసాగుతుందని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు కూడా దళితుల పట్ల వివక్షత చూపుతున్నాయని కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వ ఆయాయంలో దళితులకు స్వేచ్ఛ లేదని దళితులను గుడిలోనికి రానివ్వట్లేదు చర్చిలకు వెళ్ళనివ్వట్లేదు అని అన్నారు గౌరవ సుప్రీంకోర్టు క్రిస్టియన్ గా మారితే చర్చికి వెళ్లితే మీ రిజర్వేషన్లు ఎస్సీ హోదా రిజర్వేషన్లు రద్దు అవుతాయని తీర్పు ఇవ్వడం ద్వారా ఎస్సీలు భయాందోళన గురించి గురవుతున్నారని అన్నారు గౌరవ కోర్టు ప్రభుత్వాలు పునర్ పరిశీలించాలని అన్నారు లేకపోతే దశలవారుగా ఉద్యమాలు పోరాటాలు ఆందోళనలు తప్పవని అన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయాలని ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శనిగర ప్రవీణ్. డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్. మండల కన్వీనర్ బొమ్మెన పురుషోత్తం మెడపట్ల రాజయ్య దొండ సంతు ఎలగందుల చంద్రయ్య ఎలగందుల అంజయ్య పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించండి

## హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**సిద్దిపేట, హుస్నాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ప్రమాదాలను నివారించడానికి ప్రాణాలను రక్షించుకోవడానికి ట్రాఫిక్ నియమాలను గుర్తు చేస్తుందన్నారు. ఇట్టి నియమాన్ని పాటించి అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇతర జిల్లాల కంటే సిద్దిపేట జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్ లు ఎక్కువ ఉన్నాయన్నారు. తెల్లవారుజామునే పనికి వెళ్లే పేద కూలీలు గాని, పొలం వద్దకు వెళ్లే రైతులు గాని మద్యం సేవించి ఫైన్ కట్టవద్దని విజ్ఞప్తి చేశారు. అతివేగంగా వెళ్లడం గాని, ఇతరులకు వాహనం ఇవ్వడం గానీ ఇవ్వవద్దని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, డివైడర్ క్రాస్ చేయకుండా మధ్యలో నుండే తిప్పుకోవడం వంటి తప్పులు చేయవద్దన్నారు. అలాగే ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని చెప్పారు. అనంతరం వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తో పాటు సిబ్బంది శేఖర్, దుదియా నాయక్, సంపత్ లు ఉన్నారు.

# డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా దార మధు నియామకం

**మంథని, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**



డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దార మధును నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తంగళ్లపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్ తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించారు. గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పలు పోరాటాలలో చురుకుగా పాల్గొన్న దార మధును సంఘ బలోపేతం దృష్ట్యా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లోని జర్నలిస్టులు దార మధుకు సహకరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా దార మధు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, జర్నలిస్టుల హక్కుల సాధనలో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.



# సమాచార హక్కు సాధన కమిటీ రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు విజయవంతం

**మంథని, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సోమవారం సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమాచార హక్కు సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య స్రవంతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ శ్రీనివాస్ భూపాల్ తదితర కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు కరదీపికను ఆవిష్కరించారు. డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడికి పూర్తి సమాచారాన్ని పొందే హక్కు ఉందని వివరించారు. సదస్సులో సమాచార హక్కు దరఖాస్తును ఎలా ఇవ్వాలి, సమాచారం పొందడంలో ఎదురయ్యే సమస్యలు, అధికారులు సమాచారం ఇవ్వనప్పుడు కమిషన్ దృష్టికి ఎలా తీసుకురావాలి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ తమిళ్ హీరో మల్లం వెంకటేశం గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గోపి నందన్ కట్టెకోల, జాతీయ ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి వంగల వివేకానంద్, జాతీయ సహాయ కార్యదర్శి పాంద్రాల రాజు, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల సనీల్, జిల్లా ఉపాధ్యక్షులు కల్వల యశ్వంత్, జిల్లా అధికార ప్రతినిధి మిట్ట సాయికృష్ణ, జిల్లా సహ-కన్వీనర్ బొమ్మర్ల సునీల్, మంథని ప్రధాన కార్యదర్శి పులి మధుకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# తోడేటి సంధ్యకు అంజనీ పుత్ర సంస్థ కు ఎలాంటి సంబంధం లేదు

- వివాదాల్లో కి ఆంజనీపుత్ర సంస్థ ను వాడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం..
- ఆంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ కు చెందిన తోడేటి సంధ్యకు శాంతి నగర్ కు చెందిన దంపతులు ఒద్దం స్వరూపచిన్నయ్యకు సంబంధించిన వివాదంలో ఆంజనీ పుత్ర సంస్థకు ఎలాంటి సంబంధం లేదని అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు గతంలో తమ సంస్థలో రూ. 8.65 లక్షలతో ప్లాటు కొనుగోలు చేయగా ప్లాటు తాలూకు రిజిస్ట్రేషన్ కూడా పూర్తి అయ్యి 2 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు. ఇటీవల బాధితుల వద్ద డబ్బు, బంగారం కాజేసిన ఘటనలో తోడేటి సంధ్య అనే మహిళ తమ సంస్థ పేరును వివాదాల్లో వాడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అంజనీ పుత్ర సంస్థ ప్లాటు విక్రయం, రిజిస్ట్రేషన్ విషయాల్లో ఖచ్చితంగా ఉంటుందన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడి అంజనీ పుత్ర సంస్థ పేరు వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 లక్షలు,7తులాల బంగారం మేర వృద్ధ దంపతులకు టోకరా వేసిన ఘటన లో సంధ్యపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంజనీ పుత్ర సంస్థ 8 జిల్లాల వరకు విస్తరించి ఉందనీ ఎక్కడా తమ వినియోగదారులు, ప్రజలు ఇబ్బంది పడ్డ దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రజలు, సంస్థ వినియోగ దారులు గమనించాలని కోరారు. ఇలాంటీ సంఘటన పురావృతం అయితే ఉపేక్షించేది లేదన్నారు.



# సింగరేణి కార్మికుడి కుటుంబానికి రూ. 30 లక్షల పరిహారం అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా తీర్పు)**

సింగరేణి ఆర్జీ-1 విభాగంలో అవుట్‌సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందిన టాగూర్ సునీల్ కుటుంబ సభ్యులకు రూ. 30 లక్షల పరిహారం అందజేశారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యుల పేరిట స్థిర నిక్షేప పత్రాల రూపంలో అందజేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పరిహారాన్ని కుటుంబ సభ్యులకు ఈ విధంగా పంపిణీ చేశారు. మృతుని తల్లి టాగూర్ కలవతికి రూ. 7.50 లక్షలు, కుమార్తె టాగూర్ దీక్షితకు రూ. 11.25 లక్షలు, కుమారుడు టాగూర్ అంకిత్‌కు రూ. 11.25 లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ప్రధాన అధికారి డి. లలిత్ కుమార్, సింగరేణి సిబ్బంది నిర్వహణాధికారి రవీందర్ రెడ్డి, సీనియర్ ప్రాజెక్టు అధికారి శ్రావణ్ కుమార్, రెవెన్యూ శాఖ అధికారి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# రోగులకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- నిర్లక్ష్యం, డబ్బుల వసూళ్లపై కఠిన చర్యలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా తీర్పు):**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, రామగుండం మేయర్ మహంకాళి స్వామితో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ నిల్వలో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రోగుల సౌకర్యాల కోసం ఆర్.ఓ నీటి ప్లాంట్ ఏర్పాటు, అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణం, అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని విభాగాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్యులు సమయానికి హాజరు కావాలని, ఖాళీలను అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని ఆదేశించారు.పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అందజేసిన ఏసీలు, ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళన గోడ ప్రతి ఆవిష్కరణ

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 7**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి ఉప మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఈనెల 11న జరగబోయే హిందూ సమ్మేళన గోడ ప్రతిని మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు , శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి బాధ్యులు హిందూ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. 11న శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రాంగణంలో తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఆత్మ హిందూ ధర్మమని హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచడానికే హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. , హిందువులు ఎదుర్కొంటున్న అనేకసవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని, ఐకమత్యాన్ని నింపడం, దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, జాతీయ భావాన్ని పెంపొదించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగేలా చేయడమే హిందూ సమ్మేళన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు బోనాల మోహన్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ చింతం శ్రీనివాస్ తిరుపతి రెడ్డి కొయ్యడ శ్రీనివాస్ ఓదెలు తో పాటు ముఖ్య అతిథులుగా నల్లగొండ గ్రామ సర్పంచ్ జినుక మారత్ గారు పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్నమహేందర్ రెడ్డి మట్టపల్లి గ్రామ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ మల్లాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి మమత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఎల నియామకం తప్పనిసరి జిల్లా ఎన్నికల అధికారి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 7**

ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవెల్ ఏజెంట్ లను నియమించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను అభ్యర్థించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవీఎం విషయాలను పరిశీలించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారులు అభ్యర్థన చేశారు. బిఎల్ఎ ల నియామకం చేపట్టడం ద్వారా వారు ఓటర్ల జాబితా సవరణ / తప్పుల సవరణ కోసం బిఎల్ఓ తో సమన్వయం చేసుకుంటారని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ తన అధ్యక్షుడు లేదా కార్యదర్శి లేదా మరే ఇతర ఆఫీస్ బేరర్ ద్వారా ఒకరు లేదా అంతకంటే ఎక్కువ జిల్లా ప్రతినిధులను బిఎల్ఎ లను నియమించడానికి బిఎల్ఎ 1 ఫారం సమర్పించాలని కోరారు. ఈ అధికారం కలిగిన జిల్లా ప్రతినిధులు, ప్రతి పోలింగ్ స్టేషన్ కు ఫారమ్ ఐడి బిఎల్.ఎ 2 ద్వారా బిఎల్ఎను నియమిస్తారని ఫారమ్ ఐడి బిఎల్ఎ1 బిఎల్ ఎ 2 లపై సిరాతో మాత్రమే సంతకం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు తమ బిఎల్ఎ లను నియమించడానికి పార్టీ అధికారం ఇచ్చిన అధీకృత ప్రతినిధి సంతకంతో ఫోటో గుర్తింపు కార్డులను జారీ చేయవచ్చని తెలిపారు. బిఎల్ఎ ఖచ్చితంగా ఆ పోలింగ్ స్టేషన్ లో ఓటరు అయి ఉండాలి. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్ హాజరైనారు.



# మహిళలకు కుట్టుమిషన్ నైపుణ్యంలో శిక్షణ

**జమ్మికుంట, ఏప్రిల్ 07 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మెప్మా పిడి స్వరూప రాణి, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆదేశాల మేరకు మహిళ సంఘాల సభ్యులకు ఉచిత కుట్టుమిషన్ నైపుణ్యంలో మెలుకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఎం.సి మల్లేశ్వరీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని సంఘ సభ్యులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ ఉంటారని, దానిలో నైపుణ్యం పెంచేందుకు ఇది ఒక్క గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో 41మంది సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు సాధన, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిపిఐ ఇంటింటి కార్యక్రమం.. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆర్థిక సహాయం

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 7**




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డు సభ్యులు రాణమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి సిపిఐ కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంలో.. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య, సిపిఐ పార్టీకి తమ వంతు సామూహిక విరాళన ఇవ్వాలని కోరాగా... వెంటనే స్పందించి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూరుగుల నవీన్ కుమార్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అడిగిన వెంటనే స్పందించినందుకు పల్నాటి యాదయ్య ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో యాదయ్య తో పాటు ఆర్ రమేష్, రాములు చంద్రయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

# ఫ్యూచర్ సిటీ ఏసీపీ ని కలిసిన మహేశ్వరం, కడ్తాల్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర గణేష్, అబ్బు రమేష్





**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 7**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... గ్రామాలలో గంజాయి బెల్ట్ షాపుల నివారణకు చర్యలు తీసుకోండి. గంజాయి, మద్యం నివారణకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏసీపీ అన్నారు. గంజాయి కి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీస్ లకు తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి మత్తుకు బానిసై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్రమ గంజాయి రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీసులను కోరారు. మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్ర గణేష్, కడ్తల్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకుడు అబ్బు రమేష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మహేశ్వరం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏసీపీ జానకి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లోకి అక్రమంగా గంజాయి సరఫరా జరుగుతోందని, దీనివల్ల యువత దారి తప్పుతున్నారని తెలిపారు. గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామాల్లో నడుస్తున్న బెల్టు షాపులపై కూడా కఠినంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సాయంత్రం సమయాల్లో గ్రామాల్లో యువతకు గంజాయి ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోలీసులు మరియు స్థానిక నాయకులు కలిసి చైతన్యం కల్పించాలని కోరారు. దాసప్ప కిరణ్, విజేందర్ , కె, మహేశ్, ఎర్ర స్వామి, బొల్లెపాక యాదయ్య, ఎర్ర సురేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 26--27న రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా తీర్పు):**



తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి నాలుగో తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ఈ నెల 26, 27 తేదీల్లో మేడ్చల్ జిల్లా హకీంపేట్ క్రీడా పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 26న మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటలలోపు హకీంపేట్ క్రీడా పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆధార్ కార్డు, జనన తేదీ ధృవీకరణ పత్రం, పాఠశాల నుండి మూడో తరగతి చదువు ధృవీకరణ పత్రం, మూడో తరగతి ప్రగతి పత్రం, కుల ధృవీకరణ పత్రం (అసలు మరియు నాలుగు ప్రతులు), ఐదు పాస్‌పోర్టు పరిమాణ రంగు ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా నుంచి కొమ్ము శ్రేనిక (జూలపల్లి), తంగెళ్ల శ్రీహిత (సుల్తానాబాద్), గోపతి అనన్య (ఓదెల), చెర్ల ఆకాంక్ష (పెద్దపల్లి), ఏదుల్ల ప్రజ్వల్ (ధర్మారం), కుక్కల శివ కేశవ (పెద్దపల్లి), కత్తెరమల్ల శ్రేనిక్ (అంతర్గాం), పాటిబండ్ల వికుల్ (రామగుండం), ఆరెల్లి హిమాన్షు (గోదావరిఖని), మనుబోతుల విరాజ్ చంద్ర (మంథని), చింతముల్ల సిద్ధార్థ్ (జూలపల్లి) విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 9989090097, 9963960063 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# బీఎస్పీ అధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్ ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 135 జయంతి కార్యక్రమం బీఎస్పీ పార్టీ ఆదిలాబాద్ జోన్ 1 స్థాయిలో కరీంనగర్ పట్టణ కేంద్రం లో నిర్వహించటం జరుగుతుందని పార్టీ పార్లమెంటు ఇంఛార్జి బోయిని బాబు ప్రకటించారు. ఈ నెల 14 వ తేదీన జరిగే జయంతి కార్యక్రమం వియవంతం కోసం నియోజక వర్గం లోని ప్రజలందరూ స్వచ్చందంగ తరలి రావాలని కోరారు. బలహిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని కృషి చేసిన అంబేడ్కర్ నీ ప్రజలు గుర్తుంచు కావాలని కోరారు... మాజీ సిద్దిపేట జిల్లా ఇంచార్గ్ దేగల వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ దీజ ల హక్కులని కాలరాస్తూ దీజ లకోసమే పనిచేస్తున్నట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు. బాబాసాహెబ్ జయంతి నీ జరుపుకునే హక్కు బీఎస్పీ కే ఉందని.. భారత రత్న రావటానికి బీఎస్పీ పోరాటమే తప్ప కాంగ్రెస్, బీజేపీ ల కృషి ఏమి లేదని అన్నాడు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ అధ్యక్షులు వేల్పుల రాజు, హుస్నాబాద్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి దుంద్ర రాంబాబు, చిగురుమామిడి మండల అధ్యక్షులు ఎనగందుల శ్రావణ్ . అక్కన్నపెట్ మండల అధ్యక్షులు రాయికుంట రమేష్ , సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల సర్వే నెంబర్ 109 రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాల్సిందే

**పటాన్ చేరు, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

రైతు ప్రభుత్వం అంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గుమ్మడిదల, అన్నారం రైతుల విషయంలో పక్షపాత వైఖరిని అవలంబిస్తూ.. వారి పాలిట ఆశనిపాతంగా మారుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 109 లో గల 140 మంది రైతులకు సంబంధించిన 160 ఎకరాలను గత సంవత్సరం ౧+××జ కి ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో నష్టపరిహారంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిన.. నేటి వరకు అమలుకావడం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భూములు సేకరించే సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన 140 మంది రైతులకు 100 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందేనని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం 5 ఎకరాలు సైతం ప్రత్యేకంగా కేటాయించారని రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి.. ప్రతి రైతుకి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో 117 మంది పేద రైతులకు సంబంధించిన 117 ఎకరాల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చేరు, ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**

పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్ ) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ అధికారుల సేవలు అభినందనీయం

## జగిత్యాల జిల్లా జడ్జి రత్న పద్మావతి...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 7**



జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. తేదీ 28.03.2026 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో జిల్లా పరిధిలో మొత్తం 3034 కేసులు పరిష్కారం కావడం జరిగింది. ఈ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ ప్రతినిధులను ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణంలో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి "రాజీ మార్గమే రాజమార్గం" అని అవగాహన కల్పించినందువల్లే ఈ స్థాయిలో కేసులు పరిష్కారం కావడం సాధ్యమైందన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ స్థాయిలో కేసులు పరిష్కరించడంలో సమన్వయంతో పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ, రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , అదనపు జిల్లా జడ్జి నారాయణ, లీగల్ సెల్ సెక్రటరీ శ్రీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ , మేజిస్ట్రేట్ లు లావణ్య,నికిషా, డిఎస్పి రఘు చందర్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, అలాగే జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కోసం సింగూర్ నీటి విడుదలకు విజ్ఞప్తి

## హెచ్ఆర్సీని ఆశ్రయించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్, ఏప్రిల్ 07 ( ప్రజా తీర్పు)**



మెదక్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ) కమిషనర్‌ను ఆశ్రయించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్ల పాటు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని, సింగూర్ జలాలను మెదక్ జిల్లాకు అంకితం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తీసుకున్న చర్యల వల్ల మెదక్ జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని, సింగూర్ నీటి వినియోగంతో వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని వివరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.గణపూర్ ఆయకట్టు పరిధిలో పంటలు వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉండగా, నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలస్యంగా క్రాప్ హాలిడే ప్రకటించడంతో రైతులు నష్టపోయారని విమర్శించారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో కనీసం ఒక తడి నీరు అందిస్తే పంట నిలబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నష్టాన్ని నివారించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘణపురం ఆనకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని హెచ్ఆర్సీ కమిషనర్‌ను కోరారు. ఈ నీటి విడుదలతో ఎంఎన్, ఎఫ్ఎన్ కాలువల కింద ఉన్న పాపన్నపేట, కొల్చారం, హవేళి ఘణాపూర్, మెదక్ మండలాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రైతుల అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల్లోపు నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.వీరి వెంట జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, కొడుపాక సర్పంచ్ కాశినాథ్ రావు, ఎంకేపల్లి మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం తదితరులు, అలాగే కొడుపాక, ఎంకేపల్లి, నాగ్సాన్‌పల్లి, గాజులగూడెం,చిత్రియల్ గ్రామాల రైతులు ఉన్నారు. సింగూర్ నీటి విడుదలపై హెచ్ఆర్సీ సానుకూల స్పందన.. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి, రైతుల వినతిపై హెచ్ఆర్సీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగూర్ నుంచి రైతులకు నీరు విడుదలయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన సిఫారసులు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ విషయంపై స్పష్టమైన సమాచారం అందిస్తానని కమిషనర్ తెలిపారు.



# పక్కగా ముఖ నిర్ధారణ పక్రియ

**మెదక్, ఏప్రిల్ 07 (ప్రజా తీర్పు)**

జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మెదక్ పట్టణం ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు ,రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ఫ్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆన్లైన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట:రూ. 58 వేలకు ఇసుక వేలం

**పాపన్నపేట్/ మెదక్, ఏప్రిల్ 07 ( ప్రజా తీర్పు):**

పాపన్నపేట మండలంలోని గాంధారి పల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకకు మంగళవారం రెవెన్యూ అధికారులు వేలం నిర్వహించారు సుమారు102 క్యూబిక్ మీటర్ల (34 ట్రిప్పులు ) ఇసుకను రూ. 58,140లకు గ్రామస్తులు దక్కించుకున్నారని తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు క్యూబిక్ మీటరకు రూ. 570 చొప్పున హెచ్చు పాట పాడి ఈ హక్కును పొందినట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో ఆరై స్వామి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టం దృష్టిలో అందరూ సమానమే

## మద్రాస్ హైకోర్టు తీర్పుపై విశ్లేషణ

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 7**




చట్టం ముందు అందరూ సమానమనే సూత్రం భారత రాజ్యాంగానికి ప్రాణం. అధికారంలో ఉన్నవారైనా, సాధారణ పౌరులైనా --- న్యాయం ఒకే త్రాసుతో కొలవాలి. ఈ ప్రాథమిక సూత్రాన్ని మరింత బలంగా ప్రతిపాదించిన ఉదాహరణగా మద్రాస్ హైకోర్ట్ ఇచ్చిన తీర్పు నిలిచింది. తమిళనాడులో జరిగిన ఒక ఘోర సంఘటనలో తొమ్మిది మంది పోలీస్ సిబ్బందికి మరణదండన విధించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సంఘటన నేపథ్యం పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణ కోసం ఉండాలి. అయితే అదే వ్యవస్థలోని కొంతమంది తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే, అది సమాజానికి తీవ్రమైన ప్రమాదంగా మారుతుంది. ఈ కేసులో కూడా పోలీసులు తమ అధికారాన్ని తప్పుగా ఉపయోగించి, నిరపరాధిపై దారుణంగా ప్రవర్తించినట్లు కోర్టు నిర్ధారించింది. న్యాయస్థానం సమగ్ర విచారణ జరిపి, సాక్ష్యాలను పరిశీలించి, నిందితులపై తీవ్రమైన నేరాలు రుజువయ్యాయని తేల్చింది. ఫలితంగా అత్యంత కఠినమైన శిక్ష అయిన మరణదండన విధించబడింది. చట్టం ముందు సమానత్వం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం "సమానత్వం" ప్రతి పౌరుడికి హామీ ఇవ్వబడింది. ఈ తీర్పు ద్వారా కోర్టు స్పష్టం చేసింది పదవి ఎంత ఉన్నా, చట్టాన్ని అతిక్రమిస్తే శిక్ష తప్పదు పోలీసులు కూడా చట్టానికి లోబడి ఉండాల్సిందే ఈ తీర్పు "చట్టం దృష్టిలో అందరూ సమానమే" అనే భావనను మరింత బలపరిచింది. న్యాయ వ్యవస్థ ధైర్యం ఈ తీర్పు కేవలం శిక్ష విధించడం మాత్రమే కాదు ---అధికార దుర్వినియోగానికి గట్టి హెచ్చరిక. బాధితులకు న్యాయం చేయాలనే నిబద్ధత ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే ప్రయత్నం. అని చెప్పాలి. సామాజిక ప్రభావం. ఈ తీర్పు సమాజంపై విస్తృత ప్రభావం చూపుతుంది: పోలీస్ వ్యవస్థలో బాధ్యత పెరుగుతుంది. అధికారులపై పర్యవేక్షణ అవసరం గుర్తు చేస్తుంది. బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పెరుగుతుంది. మరణశిక్షపై చర్చ. మరణదండన ఎప్పుడూ వివాదాస్పదమైన అంశమే. కొందరు ఇది అవసరమని భావిస్తే, మరికొందరు ఇది మానవ హక్కులకు విరుద్ధమని అంటారు. అయితే ఈ కేసులో కోర్టు దీనిని "రేర్ ఆఫ్ ది రేర్" కేసుగా పరిగణించి ఈ శిక్ష విధించింది. ముగింపు. ఈ తీర్పు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తోంది: చట్టం ముందు ఎవరూ పెద్దవారు కాదు, చిన్నవారు కాదు న్యాయం ఆలస్యమవచ్చు, కానీ తప్పదు ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలని ఈ తీర్పు సూచిస్తోంది.

# దద్దరిల్లిన హుజురాబాద్.. ఎమ్మెల్యే కౌశిక్ దీక్ష సక్సెస్

- డంపింగ్ యార్డ్ వద్దంటూ... కౌశిక్ దీక్ష
- హాజరైన.. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**హుజురాబాద్ ఏప్రిల్ 7 (ప్రజాతీర్పు)**



డంపింగ్ యార్డ్ ఏర్పాటను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జరుగుతున్న జేఏసీ దీక్షల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన దీక్ష సక్సెస్ అయింది. పెద్ద ఎత్తున తన అనుచరులతో అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దీక్షలో కూర్చున్నారు. పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తరలివచ్చి ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆట పాటలతో నినాదాలతో అంబేద్కర్ కూడలి హోరెత్తింది. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్.. కౌశిక్ రెడ్డి దీక్షకు సంఘీభావం ప్రకటించారు.

### నా శవమో.. డంపింగ్ యార్డో..: కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ పర్యావరణం కలుషితమయ్యే విధంగా ప్రజలకు అతిపెద్ద హాని చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే తన శవమో.. లేక డంపింగ్ యార్డ్ తేల్చుకుంటామని ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి ఆవేశంగా అన్నారు. దీక్ష సందర్భంగా వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. డంపింగ్ యార్డ్ తో హుజురాబాద్ వల్లకాడులా మారుతుందని, చిన్నపిల్లలు వృద్ధులు జీవించే పరిస్థితి ఉండదని, కాలుష్య కాటుకు ప్రజలు బలవుతారని ఆయన ఉద్వేగంగా అన్నారు. ఇక్కడ ప్రజలు తాగునీరు తాగే పరిస్థితి ఉండదు.. రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదు.. పశుపక్షాదులు ఉనికిని కోల్పోతాయి అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డంప్ యార్డ్ ను తన నియోజకవర్గంలో పెట్టుకోవాలని, ఇక్కడి ప్రజలను బలి పశువులను చేయవద్దని ఆయన అన్నారు. కోపం ఉంటే నాపైన తీర్చుకోండి కానీ నా నియోజకవర్గ ప్రజలపై కాదు అవసరమైతే నన్ను హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఉరి తీయండి భరిస్తాను అని ఆయన స్పష్టం చేశారు. తాను రాజకీయాల కోసం మాట్లాడడం లేదని ప్రజల కోసం మాట్లాడుతున్నానని, కేంద్ర మంత్రి బండి సంజయ్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అఖిలపక్ష సమావేశానికి రావాలని ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఉద్యమించాలని, అందరితో కలిసి పోరాడేందుకు తాను సంసిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించిన మాట వాస్తవం కాదని అలాంటి దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని ముఖ్యమంత్రి స్వయంగా దీన్ని వరంగల్లో జరిగిన సమావేశంలో ప్రతిపాదించారని ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా తన వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. గత 15 రోజులుగా జేఏసీ దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజలు దీనిపై ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. హైదరాబాద్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లో ఇలాగే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఆయన తెలిపారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయకపోతే ఎంతటి పోరాటానికైనా తన సిద్ధమని ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతామని తాడోపేడో తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్తాం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణంపై త్వరలోనే కోర్టుకు వెళ్తామని అలాగే గ్రీన్ ట్రిబ్యునల్ కూడా ఆశ్రయిస్తామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ వెల్లడించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దీక్షకు మద్దతు ప్రకటించిన ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. డంపింగ్ యార్డ్ తో కాలుష్యం విలేజ్ చేస్తుందని, ఈ విషయాన్ని తాము హైదరాబాదులో ప్రత్యక్షంగా చూసామని తెలిపారు. పర్యావరణానికి ప్రజలకు రైతులకు ఇబ్బంది కలిగించే ఇలాంటి ప్రాజెక్టును జనావాసాల మధ్య నిర్మించడం భావ్యం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ తో హుజురాబాద్ ప్రాంతంలో పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వం ఒక పైసా కూడా పెట్టకుండా డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని చూస్తోందని, అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయని విషయాన్ని ఆలోచించడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజలు డంపింగ్ యార్డ్ అంశంపై ఐక్యంగా ఉద్యమించాలని తాను వారికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండ శ్రీనివాస్,గందే శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, రవీందర్ రావు, బండ నరేష్ సబ్బని రమేష్,జేఏసీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి,శుశిలా హన్మంత్ గౌడ్, లావణ్య, తార, పోరెడ్డి రజిత, ప్రతాప మంజుల ప్రభావతి రెడ్డి,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్,చుంచురా నియోజకవర్గ కాంగ్రెస్ అబ్జర్వర్ గా సిరాజ్ హుస్సేన్

**(వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 7**



పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని చుంచురా అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అబ్జర్వర్ గా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఏఐసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ఉత్తర్వులు జారీ చేశారు. అబ్జర్వర్లు తక్షణం వెళ్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నాయకులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సిరాజు హుస్సేన్ మాట్లాడుతూ అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి చుంచురా నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. చుంచురా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన అధిష్టానం పెద్దలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, సీనియర్ నాయకులు అందరికీ పేరుపేరునా సిరాజు హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.




# జగిత్యాల జిల్లా కేంద్రంలో డి హెచ్ పి ఎస్ వాల్పోస్టర్ ఆవిష్కరణ

**(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 7**

జగిత్యాల జిల్లా కేంద్రం లోనీ అంబేద్కర్ భవనం వద్ద డి హెచ్ పి ఎస్.వాల్ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ పరిపాలన లో దళితులకు దేశావ్యాప్తంగా రక్షణ కరువైయింది రాజ్యాగ హక్కులు కాలరాయబడుతున్నాయి నిరంతరం దళితుల హక్కుల రక్షణ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది దళిత మహిళలపై హత్యలు హత్యాచారాలు జరుగుతున్నాయి వారి రక్షణ కోసం అందరు ఐక్యంగా పోరాడాలి దళితులను రక్షించుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యాయి అని అన్నారు పాలకులు రాజ్యాగ చట్టాలు దళితులకు వెతిరేకంగా అమలు చేస్తున్నారని అన్నారు దీని వల్ల పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని విమర్శించారు సామాజిక న్యాయం సాధన వంటి ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ అమలు వంటి అంశాలు చేర్చించేందుకు 17.18. తేదీలో వరంగల్ నగరంలో రాష్ట్ర రెండవ మహా సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు సమాజం లో ఇంకా అంటరాని తనం కొనసాగుతున్నదని దళితుల సామాజిక ఆర్థిక రాజకీయ హక్కుల సాధనకు ఈ మహా సభలు దోహదా పడుతయని అని అన్నారు ఏప్రిల్ 17న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి దళితులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కారిక్రమంలో జిల్లా అధ్యక్షులు మునుగురి అనుమంతు. జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు ప్రవీణ్. జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ ప్రవీణ్.బొమ్మేన పురుషోత్తం. తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సమక్షంలో బీజేపీ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న మంత్రి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 7**

ధర్మారం మండలం చామనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో,బీజేపీ పార్టీ నుండి 8వ వార్డు సభ్యులు దాసరి సాగర్ ధర్మపురి క్యాంపు కార్యాలయంలో శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం సాగర్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో ఈ రోజు గౌరవ మంత్రివర్యులు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ గోవింద్,ఈధుల రాజేందర్ రెడ్డి,గోనె ప్రశాంత్ రెడ్డి,గంగాధర రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

**మెదక్, ఏప్రిల్ 07 ( ప్రజా తీర్పు)**



జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రామాయంపేట మండలంలో,నిజాంపేట మండలంలో విస్తృతంగా ప ర్య టి ం చా ర ు. రామాయంపేట ప్రభుత్వ పాఠశాలలో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలన్నారు. స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు. నిజాంపేట్ పిహెచ్సి నీ పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందాలన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు అందించాలని వైద్యులకు సూచనలు అందించారు. నిజాంపేట తహసిల్దార్ కార్యాలయన్నీ తనిఖీ చేశారు భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు అన్నారు. భూ సర్వే ,ఇసుక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020